## ఇంద్రకరణ్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కంది, జనవరి 13: క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ క్రికె ట్ టోర్నమెంట్‌ను శనివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, స్నేహపూర్వకంగా ఆడి నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న 18 టీంలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరహరిరెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, గ్రామ సర్పంచ్ వేణువర్ధన్‌రెడ్డి, నారాయణ యాద వ్, విష్ణువర్ధన్‌రెడ్డి, పలు గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

## ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన వీరశైవులు

సంగారెడ్డి, జనవరి 13: వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు శనివారం ఎస్పీ రూపేశ్‌ను కలిసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యాలయంలోని ఎస్పీ చాంబర్‌లో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా ఆధ్యుడు మధుశేఖర్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో సమాజం సభ్యులు కంది సర్పంచ్ విమలావీరేశం, పట్లోళ్ల శివరాజ్‌పటేల్, రామోజీ నవీన్, అరుణ, కరుణ, శశికళ, రాణమ్మ, శోభమ్మ, గీత, వసంత, అనిత, రాజు ఉన్నారు.


ఎస్పీ రూపేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు

## మహిళలకు చీరలు పంపిణీ

బొల్లారం, జనవరి 13: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి కోడలు ప్రత్యూష రెడ్డి జన్మదిన వేడుకలను సిద్ధి వినాయక కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యు లు 400మంది పేద మహిళలకు కౌన్సిలర్ చంద్రారెడ్డి, ప్రత్యూష రెడ్డి చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రారెడ్డి కుటుంబసభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.


పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

## నేడు పాతపంటల జాతర ప్రారంభం

జహీరాబాద్, జనవరి 13: చిరుధాన్యాలతో ఆరోగ్యకర జీవనం సాధ్యమని డీడీఎస్ మహిళాసభ్యులు, పాత పంటల జాతర కోఆర్డినేటర్లు జనరల్ నర్సమ్మ, వినయ్‌కుమార్ తెలిపారు. శనివారం జహీరాబాద్ మండలంలోని పస్తాపూర్ డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాటపంటల జాతర వివరాలు వెల్లడించారు. 24వ పాత పంటల జాతరను మొగుడంపల్లి మండలంలోని జాడిమాల్కాపూర్‌లో ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో జీవవైవిధ్య వారసత్వాన్ని గ్రామీణ ప్రజానీకం ఒక పండుగల 23 ఏండ్లుగా నిర్వహిస్తుందన్నారు. జాతరకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, మేధావులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. జాతరకు ముఖ్యఅతిథులుగా సెంటర్ ఫర్ వారల్డ్ సాలిడారిశ్రీఈ ఎగ్జికూటివ్ డైరెక్టర్ మనిమయ్ సిన్హా , సెంట్రల్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ కమ్యూనికేషన్స్ డాక్టర్ వాసుకీ బెలవాడి, యునిస్కో కమ్యూనిటీ మీడియా అధ్యక్షురాలు డాక్టర్ కంచన్ మాలిక్, సెంట్రల్ యూనివర్సిటీ ఇన్ సోషియాలజీ ప్రొ. డాక్టర్ ఆపర్ణ రాయప్రోల్‌తోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఫిబ్రవరి 12న ఝరాసంగం మండలంలోని మాచునుర్‌లో ముగింపు ఉంటుందన్నారు. సమావేశంలో డీడీఎస్ ప్రతినిధులు లక్ష్మిమ్మ, మొగులమ్మ, మణిక్యం, గిరిధర్, నర్సింహులు తదితరులు ఉన్నారు.


పస్తాపూర్ డీడీఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న డీడీఎస్ ప్రతినిధులు

## క్రషర్ ఎదుట గ్రామస్తుల ధర్నా

జిన్నారం, జనవరి13: మాదారం, మంత్రికుంట గ్రామస్తులు శనివారం క్రషర్ ఎదుట ధర్నా చేశారు. ఖాజీపల్లి గ్రామపరిధిలోని సర్వే నంబర్ 145, 146 అసైన్డ్ భూమిలో, మాదారం గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 210 అసైన్డ్ భూమిలో అక్రమంగా క్రషర్‌ను నడుపుతూ మంత్రికుంట నుంచి ఖాజీపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును నాశనం చేసి రాకపోకలకు క్రషర్ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను క్రషర్ యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆది సత్యనారాయణ, కృష్ణ, నర్సింహ, లక్ష్మణ్, రాకేశ్, ఆంజనేయులు, సంతోశ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


క్రషర్ ఎదుట ధర్నా చేస్తున్న మాదారం, మంత్రికుంట గ్రామస్తులు


సిద్ధివినాయక స్వామివారికి లక్ష పుష్పాభిషేకం చేస్తున్న భక్తుడు బల్వంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు


యాగశాలలో హోమాలు చేస్తున్న దంపతులు

# జనసంద్రమైన సిద్ధి వినాయక ఆలయం

న్యాల్‌కల్, జనవరి 13 : రేజింతల్ సిద్ధి వినాయక స్వామి జయంతోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం జనసంద్రంగా మారింది. స్వామి వారి 224వ జయంతో త్సవాల్లో భాగంగా రెండో రోజైన శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ఆభిషేకం, లక్షపుష్పార్చన, గణపతి హవనం, శతచండీహవనం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తుల దర్శనాలకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ, హద్నూర్ పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ కమిటీతోపాటు పలువురు దాతలు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్ రేజింతల్, ప్రధానకార్యదర్శి అల్లాడి నర్సింహులు, ఉపాధ్యక్షులు నీల రాజేశ్వర్, బస్వరాజ్, సెక్రటరీ కల్వ చంద్రశేఖర్, చిద్రి లక్ష్మణ్, కమిటీ సభ్యులు కోబ్బాజీ రవికుమార్, సుధాకర్‌పాటిల్, బస్వరాజ్ సిందోల్, రాజ్‌కుమార్ అగర్వల్, చంద్రశేఖర్, అశోక్, మేనేజర్ కృష్ణ, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.


సిద్ధివినాయక స్వామి విగ్రహానికి లక్ష పుష్పాలతో అందంగా అలంకరణ

## మద్యం సరఫరాపై నిఘా

జహీరాబాద్, జనవరి 13: అక్రమంగా గోవా, కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి మద్యం తీసుకొచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జహీరాబాద్ ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. శనివారం జహీరాబాద్ మండలంలోని చెరాగ్‌పల్లి సరిహద్దు ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద ట్రావెల్ బస్సులు, ప్రైవేట్ వాహనాలను తనిఖీలు చేశామన్నారు. గోవా నుంచి అక్రమంగా మద్యం తీసుకొచ్చే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమంగా తరలిస్తున్న 16.105 లీటర్ల 21 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. గోవా నుంచి అక్రమంగా హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఈ దాడుల్లో ట్రాన్స్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారని చెప్పారు.



చెరాగ్‌పల్లి చెక్‌పోస్టు వద్ద ట్రావెల్స్ బస్సును తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

## నాగిరెడ్డిపల్లిలో హుండీ చోరీ

కోహీర్, జనవరి13: నాగిరెడ్డిపల్లి గ్రామంలోని దుర్గాభవాని ఆలయంలో చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం...గ్రామంలోని దుర్గాభవాని ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీని దుండగులు ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం లేచి చూసేసరికి ఆలయంలో హుండీ కనపించలేదు. ఆలయ ముఖద్వారం తాళలు పగులగొట్టి ఉండడంతో చోరీ అయినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. నగదును తీసుకొని ఖాళీ హుండీని గ్రామ చివారులో పడేసినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అయోధ్య అక్షింతలు పంపిణీ


కోహీర్ : ఖానాపూర్‌లో అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

గుమ్మడిదల, జనవరి 13: మండలకేంద్రంలో అయోధ్య రామమందిర అక్షింతలను సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, రామభక్తుల ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. గ్రామంలోని శ్రీరాముడి ఆలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు మంగళహారతులతో ఘనస్వాగతం పలుకుతూ అక్షింతలను భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**ఖానాపూర్‌లో అక్షింతల ఊరేగింపు**

కోహీర్, జనవరి 13 : మండలంలోని కోహీర్, ఖానాపూర్ గ్రామంలో శనివారం అయోధ్య రాములోరి అక్షింతలను ఊరేగించారు. కాషాయ జెండాలను చేతపట్టి కోహీర్, ఖానాపూర్ గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అక్షింతలను మంగళవాయిద్యాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు వాటిని ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## హెటిరో పరిశ్రమలో ముగ్గుల పోటీలు

జిన్నారం, జనవరి 13: గడ్డపోతారం హెటిరో పరిశ్రమలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పరిశ్రమ ఆవరణలో వేసిన ముగ్గులను పరిశ్రమ ఎండీ, బీఆర్ఎస్ ఎంపీ బండి పార్థసారధిరెడ్డి పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిస్తాయన్నారు. భవిష్యత్‌తరాలకు మన ఆచార, వ్యవహారాలను అందిస్తాయన్నారు. మనిషి జీవితంలో అన్నింటికీ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉద్యోగులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రవిబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**విజేతలకు పట్టుచీరల బహూకరణ**

గుమ్మడిదల, జనవరి 13: మండలంలోని బొంతపల్లిలో సంక్రాంతి ముగ్గుల పోటీలను పంచాయతీ పాలకవర్గం శనివారం వైభవంగా నిర్వహించింది. పోటీలో 230 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు. పోటీలను ఎంపీపీ సద్దిప్రవీణా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షించారు. పోటీలో కొమ్ము అంకితకు ప్రథమ బహుమతి, స్నేహకుమారికి ద్వితీయ బహుమతి, తృతీయస్థానంలో నిలిచిన రూపకు పట్టుచీరలను బహూకరించారు.

ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, ఆలయకమిటీ మాజీ చైర్మన్ గటాటి భద్రప్ప, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


జిన్నారం : ముగ్గులను పరిశీలిస్తున్న హెటిరో పరిశ్రమ ఎండీ, బీఆర్ఎస్ ఎంపీ బండి పార్థసారధిరెడ్డి


గుమ్మడిదల : ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు పట్టుచీరలను బహూకరిస్తున్న ఎంపీపీ సద్దిప్రవీణా, సర్పంచ్ నవీన

## మెదక్ ఎంపీ అభ్యర్థిగా పరిశీలించండి

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ వినతి**

సంగారెడ్డి జనవరి 13 (నమస్తే తెలంగాణ) : మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా తన పేరును పరిశీలించాల్సిందిగా మాజీఎమ్మెల్సీ సత్యనారాయణ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కోరారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిందిగా శనివారం పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానానికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావుకు దరఖాస్తు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టుగా, ఎమ్మెల్సీగా, తెలంగాణ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ సభ్యుడిగా పనిచేసిన తనకు మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్నివర్గాల ప్రజలతో విస్తృతమైన సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా పలు హోదాల్లో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు చెప్పారు. తెలంగాణ సాధన ఉద్యమంలో భాగంగా అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ పదవిని త్యాగంచేసినట్లు గుర్తు చేశారు. తొమ్మిది నెలలపాటు ఎమ్మెల్సీగా పనిచేసిన తనకు మెదక్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ నేతలు, కేడర్, తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల, ప్రజాసంఘాలతో సత్సంబంధాలు ఉన్నట్లు చెప్పారు. మెదక్ పార్లమెం ట్ పరిధిలోని బీహెచ్‌ఈఎల్, బీడీఎల్‌తో సహా పలు పరిశ్రమల కార్మిక సంఘాలు, కార్మికుల తోమంచి సంబంధాలు ఉన్నట్లు వివరించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు వేర్వేరు ఎన్నికల్లో పార్టీ తరఫున బాధ్యతలు నిర్వహించి పార్టీ గెలుపులో కీలకపాత్ర పోషించినట్లు చెప్పారు. మెదక్, సంగారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గాలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. మెదక్ ప్రజలు, నాయకులతో సత్సంబంధాలు ఉండడంతో పాటు పార్టీకి విధేయుడిగా ఉన్న తనకు మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వాల్సిందిగా అధినేత కేసీఆర్‌ను కోరారు.



## ఎంఎస్ కంపెనీ ఎదుట కార్మికుల ఆందోళన

పుల్కల్, జనవరి 13: హెచ్ఎంఎస్ జెండా తొలిగించారంటూ ఎస్ ఇటిక్యాల పరిధిలోని ఎంఎస్ కంపెనీ ఎదుట శనివారం కార్మికులు ఆందోళన చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించకపోవడంతోనే హెచ్ఎంఎస్ యూనియన్ ఏర్పాటు చేసినట్లు కార్మికులు తెలిపారు. కంపెనీలో సీఐటీయూ యూనియన్‌కు సంబంధించిన జెండా ఉంచి, మా యూనియన్ జెండాను మాయం చేశారని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది యాజమాన్యం చేసిన పనేనంటూ కార్మికులు ఆందోళనకు దిగారు. ఏడేండ్లుగా కంపెనీలో వెట్టిచాకిరి చేయిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. 400మంది కార్మికులు పనిచేస్తున్న ఈ కంపెనీలో ఎలాంటి సేఫ్టీ, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేదన్నారు. విషయం తెలుసుకున్న పుల్కల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కార్మికులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం యాజమాన్యం దిగొచ్చి నచ్చజెప్పినా మా జెండా మాకు కావాలంటూ ఆందోళన కొనసాగించారు. అనంతరం హెచ్ఎంఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో తిరిగి కంపె నీ ఎదుట జెండా ఆవిష్కరించారు. ఈ విషయంపై యాజమాన్యంతో జిల్లా అధ్యక్షుడు చర్చించి పలు డిమాండ్లను వారి ముందు ఉంచారు. దీంతో దిగొచ్చిన యాజమాన్యం తప్పకుండా కార్మికులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని మేనేజర్ కిరణ్ తెలియజేయడంతో కార్మికులు ఆందోళన విరమించారు.


ఎంఎస్ కంపెనీ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

## పటాన్‌చెరు సీఐ లాలూనాయక్ సస్పెన్షన్

పటాన్‌చెరు, జనవరి 13: విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓ వ్యక్తి మరణానికి కారణమైన పటాన్‌చెరు సీఐ లాలూనాయక్‌పై సస్పెన్షన్ వేటుపడింది. ఈమేరకు శనివారం ఎస్పీ రూపేశ్ ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 24వ తేదీ రాత్రి పటాన్‌చెరు సాకీ చెరువు వద్ద అమీన్‌పూర్‌కు చెందిన నాగేశ్వరరావు అనే వ్యక్తిపై దాడి కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించి అతడి మృతికి కారణమైనట్లుగా విచారణలో తేలడంతో ఎస్పీ రూపేశ్ శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఆ కేసులో కుటుంబసభ్యులు మిస్సింగ్ కేసుగా సమాచారం ఇచ్చినా ఎఫ్ఐఆర్ 24/2024లో అనుమానాస్పద కేసుగా నమోదు చేసి పట్టించుకోకపోవడంపై జిల్లా ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. సీఐ లాలూనాయక్ స్థానంలో ఇన్‌చార్జి సీఐగా శ్రీనివాస్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.



## క్రికెట్ పోటీలు ప్రారంభం

హత్నూర, జనవరి 13: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హత్నూర, చింతల్‌చెరులో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువతలో ఉత్తే జం నింపడంతో పాటు క్రీడాస్ఫూర్తిని చా టేందుకు పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడు రోజులపాటు టోర్నమెంట్ నిర్వహించి, విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేస్తామన్నారు.


చింతల్‌చెరులో క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్టులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

## నేడు క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

జహీరాబాద్, జనవరి 13: ఖిజార్ యపై క్రికెట్ గోల్డ్‌కప్ ముగింపునకు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరువుతున్నారని గోల్డ్ కప్ ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు రాములునేత తెలిపారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్టుకు రూ. 5లక్షలు, రెండో బహుమతి రూ. 3లక్షల నగదు ఇస్తామన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని ప్రతిభను కనబర్చారని చెప్పారు. ముగింపు సమావేశానికి జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో పాటు టోర్నమెంట్ నిర్వాహకులు ఖిజార్‌యపై హాజరువుతారన్నారు.

## దత్తగిరిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఝరాసంగం, జనవరి 13: సంగారెడ్డి జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి ప్రత్యేక పూ జలు చేశారు. జ్యోతిర్లింగాలకు రుద్రాభిషే కం, మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం దత్తాత్రేయ, పంచవృక్షాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహరాజ్, సిద్ధేశ్వర స్వామి ఎమ్మెల్యేకు పూలమా ల, శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సమష్టిగా కృషి చేయాలి

జహీరాబాద్/ అందోల్, జనవరి 13: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు సమష్టిగా కృషి చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెంకటరమణరెడ్డి అన్నారు. శనివారం జహీరాబాద్, అందోల్‌లో నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి ఎంపీ అభ్యర్థికి విజయం కట్టబెట్టేలా తగిన కార్యాచరణ రూపొందించాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, బద్దం మైపాల్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్, రవికుమార్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, సుభాశ్‌రెడ్డి, నౌబాద్ జగన్నాథ్, జనార్దన్‌రెడ్డి, అందోల్ మాజీ డీసీసీబీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి రంగారెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


అందోల్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వెంకటరమణరెడ్డి